# భారత ఆర్థిక వ్యవస్థ

1. భారతదేశంలో స్వయం సంపూర్ణ సామూహిక ఆర్థిక వ్యవస్థతో కూడిన గణతంత్ర రాజ్యాలు ఎవరి రాకపూర్వం ఉండేవి?

జ. ఆంగ్లేయులు

2. గ్రామ ప్రజలు ఎన్ని వర్గాలుగా ఉండేవారు?

జ. మూడు

3. 17,18 శతాబ్దాల్లో భారతదేశపు వస్తువులను కొనుగోలు చేసే దేశాల్లో అగ్రస్థానంలో ఉన్న దేశాలు?

జ. యూరప్‌దేశాలు

4. పట్టు వస్త్రాలు, శిల్పాలు, కుంకుమ పువ్వు, సుగంధ ద్రవ్యాలు, నీలి ఊదా సాంద్రకాలు, నల్లమందు ముసాంబరం ఏ దేశం ఎగుమతులు?

జ. భారతదేశం

5. రంగుల్లో భిన్నత్వాన్ని కనబరచేందుకు ఉపయోగించే సాంద్రకాలు?

జ. నీలి, ఊద సాంద్రకాలు

6. ఔషదాల తియ్యదనం కోసం వేటిని కలుపుతారు?

జ. నల్లమందు, ముసాంబరం

7. ఈస్ట్ ఇండియా కంపెనీ రాజకీయధికారాన్ని ఏ సంవత్సరంలో చేజిక్కించుకొన్నది?

జ. 1757

8. దేని తర్వాత భారతదేశంలో బ్రిటీషు పాలనను నెలకొల్పే కార్యక్రమాన్ని పూర్తి చేసింది?

జ. 1857 సిపాయిల తిరుగుబాటు

9. పారిశ్రామిక విప్లవం ఎక్కడ ప్రారంభమైంది?

జ. ఇంగ్లండ్

10. పారిశ్రామిక విప్లవం కాలం?

జ. 1780– 1820

11. ఏ విప్లవం ఫలితంగా యంత్రాల ద్వారా తయారైన వస్తువులకు డిమాండ్ పెరిగింది?

జ. పారిశ్రామిక విప్లవం

SAKSHI

12. బ్రిటీషువారి దోపిడిని ఆర్థిక పీల్చివేత లేదా ఎకనమిక్ డ్రైన్‌గా వర్ణించినవారు?
జ. డి.ఆర్. గాడ్గిల్

13. బ్రిటీష్‌వారి దోపిడిని ఆర్థిక సంపద కొల్లగొట్టడం(ఎక్‌నామిక్ ప్లండర్)గా వర్ణించినవారు?
జ. దాదాబాయి నౌరోజీ

14. బ్రిటీషువారు తమ పాలనలో భారతదేశాన్ని ఆర్థికంగా పీల్చి వేయడం నిరంతరాయంగా ఎప్పుడి వరకు కొనసాగింది?
జ. 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం లభించే వరకు

15. 1951 సంవత్సరంలో వ్యవసాయమే ఆధారంగా ఎంత శాతం మంది జీవిస్తున్నారు?
జ. 70 శాతం

16. స్వాతంత్ర్యానంతరం భారత ఆర్థిక వ్యవస్థలో గ్రామ జనాభా శాతం?
జ. 82.7 శాతం

17. పట్టణ జనాభా శాతం?
జ. 17.3 శాతం

18. 5 లక్షల కంటే ఎక్కువ జనాభా ఉన్న పట్టణాలు?
జ. 8

19. వాహనాలు, రసాయనాలు, యంత్ర పరికరాలు, ఇంజనీరు వస్తువులు, టీవీ, కంప్యూటర్, ఎలక్ట్రానిక్ వస్తువుల తయారీ ఏ రంగంలోకి వస్తాయి?
జ. వ్యవస్థీకృత రంగాలు

20. కుటీర, చిన్న తరహా, అల్ప(టైనీ) పరిశ్రమలు, చేతి పనులు, వృత్తి కళాకారులు, ఖాదీ, చేనేత, బీడీల తయారీ, అగరబత్తీల తయారీ, చేతి కాగితం తయారీ వంటి వాటిని ఏ రంగంలోవిగా గుర్తించొచ్చు?
జ. అవ్యవస్థీకృత రంగాలు

## జనాభా

21. జనాభా పరిణామ సిద్ధాంతము ప్రకారం ఏ దశలో జనాభా విస్ఫోటన సమస్య ఏర్పడుతుంది?
జ. రెండో దశ

22. 1921 సంవత్సరాన్ని ఏసంవత్సరంగా పరిగణిస్తున్నాం?
జ. జనాభా విభాజక

23. ప్రపంచంలో 1830 సంవత్సరంలో జనాభా?

జ. 1 మిలియన్

24. 1960 సంవత్సరం నాటికి ప్రపంచ జనాభా ఎన్ని బిలియన్లకు చేరుకుంది?

జ. 3 మిలియన్లు

25. 1975 నాటికి 4 బిలియన్లు ఉన్నా జనాభా 1987 నాటికి ఎన్ని బిలియన్లకు చేరుకుంది?

జ. 5 బిలియన్లు

26. ఐదో బిలియన్ శిశువు 11-07-1987న ఎక్కడ జన్మించారు?

జ. యుగోస్లోవియా

27. ప్రపంచ జనాభా 12-10-1999 నాటికి ఎన్ని బిలియన్లు ఉంది?

జ. 6 బిలియన్లు

28. ఐక్యరాజ్య సమితి ఏ తేదీని 6వ బిలియన్ రోజుగా ప్రకటించింది?

జ. అక్టోబర్ 12

29. ఏ తేదీన ప్రపంచ జనాభా దినోత్సవం జరుపుకుంటున్నాం?

జ. జూలై 11

30. 2022 నాటికి ఎన్ని బిలియన్లకు జనాభా చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు?

జ. 8 బిలియన్లు

31. 1999 - 2000 మధ్య కాలంలో UNO ప్రకారం ప్రపంచ జనాభా సంవత్సరానికి ఎంత శాతం పెరుగుతుంది?

జ. 1.4 శాతం

32. మనదేశంలో మొదటిసారిగా జనాభా లెక్కలు అంచనా వేసిన సంవత్సరం?

జ. 1872

33. ఏ సంవత్సరం నుంచి క్రమంగా జనాభా అంచనా వేస్తున్నారు?

జ. 1881

34. ఎన్ని సంవత్సరాలకొకసారి జనాభా అంచనా వేస్తారు?

జ. 10 సంవత్సరాలు

35. 1881లో మన దేశ జనాభా?

జ. 23.7 కోట్లు

36. 1991 నాటికి జనాభా ఎన్ని కోట్లకు పెరిగింది?

జ. 84.4 కోట్లు

37. 2001 జనాభా లెక్కల ప్రకారం మనదేశ జనాభా?

జ. 102.7 కోట్లు

38. 2011 జనాభా లెక్కల ప్రకారం మనదేశ జనాభా?

జ. 121 కోట్లు

39. 2001 జన గణన ప్రకారం భారతదేశంలో జనాభా పెరుగుదల శాతం 21.3 ఉండగా, వృద్ధి రేటు?

జ. 1.93

40. 2001 ప్రకారం భారతదేశంలో గ్రామీణ జనాభా?

జ. 72.22

41. 2001 జనాభా అంచనాల ప్రకారం ప్రపంచ భూమి వైశాల్యంలో భారతదేశం శాతం?

జ. 2.4 శాతం

42. ప్రపంచ జనాభాలో భారతదేశం వాటా?

జ. 16.85 (2001 అంచనా ప్రకారం)

43. జాతీయ జనాభా విధానం(2000 - 2010) ఏ ఆశయాలతో రూపొందించారు?

జ. సత్వర, మధ్యకాలిక, దీర్ఘకాలిక

44. 2001 జనాభా లెక్కల ప్రకారం ఆంధ్రప్రదేశ్ మొత్తం జనాభా?

జ. 7.57 కోట్లు

45. భారతదేశం భౌగోళిక భూభాగంలో ఆంధ్రప్రదేశ్ వాటా శాతం?

జ. 8.37

46. 2011 జనాభా లెక్కల ప్రకారం ఆంధ్రప్రదేశ్ మొత్తం జనాభా?

జ. 8.46 కోట్లు

47. జనాభా పరంగా దేశంలో రాష్ట్రం స్థానం?

జ. 5

48. 2011 జనాభా లెక్కల ప్రకారం మనరాష్ట్రంలో పురుషుల జనాభా?

జ. 4.25 కోట్లు

49. 2011 జనాభా లెక్కల ప్రకారం మనరాష్ట్రంలో స్త్రీల జనాభా?

జ. 4.21 కోట్లు

50. 1991-2001 మధ్య పెరిగిన ఆంధ్ర ప్రదేశ్ జనాభా?

జ. 9.2 మిలియన్లు

51. 2001-2011 మధ్య ఆంధ్రప్రదేశ్‌లో పెరిగిన జనాభా?

జ. 8.9 మిలియన్లు

52. 2001 ప్రకారం ఆంధ్రప్రదేశ్ జనాభా వృద్ధి రేటు?

జ. 13.86 శాతం

53. 2011 ప్రకారం ఆంధ్రప్రదేశ్ జనాభా వృద్ధి రేటు?

జ. 11.10 శాతం

54. 2001 ప్రకారం ఆంధ్రప్రదేశ్ జనసాంద్రత?

జ. 275/చ.కి.మీ

55. 2011 ప్రకారం ఆంధ్ర ప్రదేశ్ జనసాంద్రత?

జ. 308/చ.కి.మీ

56. 2001 ప్రకారం అత్యధిక జనసాంద్రత కలిగిన జిల్లా?

జ. హైదరాబాద్ (16,980)

57. 2011 ప్రకారం అత్యధిక జనసాంద్రత కలిగిన జిల్లా?

జ. హైదరాబాద్ (18,480)

58. భారతదేశంలో జనన- మరణ రేట్లలోని మార్పులు ఏ రేటులోని మార్పునకు దోహదం చేస్తాయి?

జ. జనాభా వృద్ధి

59. 1951 సంవత్సరంలో మరణాల రేటు 27.4 : 1000 నుంచి 2001 నాటికి ఎంతకి తగ్గింది?

జ. 8.4 : 1000

60. ఓ సంవత్సర కాలంలో ప్రతి 1000 మందిలో చనిపోయిన వారి నిష్పత్తి?

జ. మరణాల రేటు

61. ఓ సంవత్సర కాలంలో ప్రతి 1000 మందికి జన్మించే పిల్లల నిష్పత్తి?

జ. జననాల రేటు

62. 2001 నాటికి శిశు మరణాల రేటు?

జ. 60 : 1000

63. 2011 నాటికి శిశుమరణాల రేటు?

జ. 30 : 1000

64. 2011 నాటికి ప్రసూతి మరణాల రేటు?

జ. 100 : 1,00,000

65. 2001 నాటికి భారతదేశంలో జననరేటు?

జ. 25.4 :1000

66. ఓ సంవత్సర కాలంలో ప్రసూతి సమయంలో ప్రతి లక్షమంది స్త్రీల్లో చనిపోయే వారి నిష్పత్తి?

జ. ప్రసూతి మరణాల రేటు

67. ఓ స్త్రీ తన పునరుత్పత్తి కాలంలో జన్మనిచ్చే మొత్తం పిల్లల సంఖ్య?

జ. మొత్తం ప్రసూతి రేటు

68. ఏ సంవత్సరం తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో ప్రసూతి రేటు చాలా వేగంగా తగ్గింది?

జ. 1990

69. 1999 – 2000 సంవత్సరంలో దేని ప్రకారం గ్రామాల్లో ప్రసూతి రేటు ప్రతి స్త్రీకి 2.5 శిశువులు, నగరాల్లో 2.07 శిశువులు ఉంటుందని అంచనా వేశారు?

జ. జాతీయ కుటుంబ ఆరోగ్య పరిశీలన(NFHS)

70. 1951లో జననాలు రేటు ఆంధ్రప్రదేశ్‌లో 39.3 : 1000 నుంచి 2001 నాటికి ఎంతకు తగ్గింది?

జ. 18.9 :1000

71. 1951లో మరణాలరేటు ఆంధ్రప్రదేశ్ 30.3 :1000 నుంచి 2001 నాటికి ఎంతకు తగ్గింది?

జ. 7.3 : 1000

72. ఓ దేశంలోని జనాభా వివిధ రకాలైన వృత్తుల మధ్య విభజించి ఉండటాన్ని ఏమంటారు?

జ. వృత్తుల వారీగా జనాభా విభజన

73. భారతదేశంలోని వివిధ రకాలైన వృత్తులను ఎన్ని రకాలుగా వర్గీకరించవచ్చు?

జ. మూడు రకాలు

74. వ్యవసాయం, అడవులు, చేపల పెంపకం, జంతు సంపద, కోళ్ల ఫారాలు, గనులు క్వారింగ్ ఏ రంగంలో కలుపుతారు?

జ. ప్రాథమిక రంగం

75. ప్రాథమిక రంగంలోని అడవులు, చేపల పెంపకం, జంతు సంపద, కోళ్ల ఫారాలు, గనులు, క్వారింగ్ ఏ వృత్తుల కిందకు వస్తాయి?

జ. ప్రాథమిక వృత్తులు

76. అభివృద్ధి చెందుతున్న దేశాల్లోని జనాభా ఎక్కువ శాతం ఏ రంగంపై ఆధారపడతారు?

జ. ప్రాథమిక రంగం

77. వస్తువు తయారీ పరిశ్రమలు, చిన్నతరహా, భారీ తరహా, కుటీర పరిశ్రమలు ఏ వృత్తులు?

జ. ద్వితీయ వృత్తులు

78. ద్వితీయ వృత్తులు అనేవి ఏ రంగానికి సంబంధించినవి?

జ. ద్వితీయ రంగం

79. వ్యాపారం, రవాణా, కమ్యూనికేషన్లు, బ్యాంకింగ్, బీమా, విద్య, ఆరోగ్యం ఏ వృత్తులు?

జ. సేవా వృత్తులు

80. సేవా వృత్తులు ఏ రంగానికి సంబంధించినవి?

జ. సేవా రంగం

81. ఆర్థికాభివృద్ధికి, వృత్తులవారి జనాభా విభజనకు ఎటువంటి సంబంధం ఉంటుంది?

జ. అవినాభావ సంబంధం

82. వృత్తులవారీ జనాభా విభజనపరంగా చూస్తే ఆంధ్రప్రదేశ్ ఏ రాష్ట్రంగా పరిగణించవచ్చు?

జ. వ్యవసాయక రాష్ట్రం

83. 1961 నుంచి ఏ సంవత్సరం వరకు ఆంధ్ర ప్రదేశ్ ద్వితీయరంగం స్తబ్దతలో ఉంది?

జ. 2001

84. 2001లో వ్యవసాయరంగంపై ఆధారపడి ఉన్న శ్రామికశక్తి?

జ. 64.6 శాతం

85. 2001లో పారిశ్రామిక రంగంపై ఆధారపడి ఉన్న శ్రామికశక్తి?

జ. చెప్పుకోదగిన అభివృద్ధి లేదు

SAKSHI

86. 2001లో సేవారంగంపై ఆధారపడి ఉన్న శ్రామిక శక్తి?

జ. 22.4 శాతం

# మానవ వనరుల అభివృద్ధి

87. ఆర్థికాభివృద్ధికి కావలసిన విద్య, సామర్థ్యం, అనుభవంతో కూడుకున్న మానవులను ఏమంటారు?

జ. మానవ వనరుల అభివృద్ధి

88. మానవులపై పెట్టుబడి పెడితే వనరులుగా అభివృద్ధి చెంది మానవ అభివృద్ధికి ఏ విధంగా ఉపయోగపడతారు?

జ. ఉత్పాదక వనరులుగా

89. మానవ వనరుల ద్వారానే ఏ వనరులను సమర్థవంతంగా వినియోగించవచ్చు?

జ. భౌతిక వనరులు

90. అభివృద్ధి చెందిన, చెందుతున్న దేశాల్లో విద్య ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నవారు?

జ. టొడారో, స్మిత్

91. విద్యవల్ల పరిజ్ఞానం, నైపుణ్యత పెరిగి దేని ఉత్పాదకత పెరుగుతుంది?

జ. శ్రామికశక్తి

92. అదనంగా పాఠశాలలు, కళాశాలలు, విశ్వ విద్యాలయాల స్థాపన వల్ల ఏమి పెరుగుతుంది?

జ. ఉద్యోగిత

93. విద్య వేటిని అందిస్తుంది?

జ. ప్రాథమిక నైపుణ్యాలు, ఆధునికంగా మెరుగైన ప్రవర్తనను

94. గ్రామీణ ప్రజల పరిజ్ఞానాన్ని పెంపొందించి అమాయకత్వాన్ని, మూఢ నమ్మకాలను రూపుమాపడానికి తోడ్పడేది?

జ. విద్య

95.విద్య ప్రజల సామర్థ్యాలు,ప్రవర్తనను మార్చుకొని దేనిని పెంపొందించడానికి ఉపయోగపడుతుంది?

జ. కుటుంబ నాణ్యత

96. శ్రామికులు ఎక్కువగా ఉన్న మన భారతదేశంలో విద్య ద్వారా ప్రజల నైపుణ్యత పెరిగి వేటిని స్థాపించుట ద్వారా స్వయం ఉపాధి పొందుతారు?

జ. కుటీర పరిశ్రమలు

97. ప్రజలను ఆధునికీకరణ, విప్లవాత్మక మార్పులవైపు ఆలోచించే విధంగా తోడ్పడేది?

జ. విద్య

98. అంతర్గతంగా దాగి ఉన్న శక్తి సామర్థ్యాలను వెలికతీయడానికి ఉపయోగపడేది?

జ. విద్య

99. శ్రామికుల సామర్థ్యం దేనిపై ఆధారపడి ఉంటుంది?

జ. ఆరోగ్యం

100. శ్రామికుల ఆరోగ్యం పెరిగితే ఏ ఉత్పత్తి పెరుగుతుంది?

జ. జాతీయ ఉత్పత్తి

101. 1993 ప్రపంచ అభివృద్ధి వాదన ప్రకారం ఆరోగ్యం పెరుగుదల దేనికి తోడ్పడుతుంది?

జ. ఆర్థికావృద్ధి

102. ప్రసూతి మరణరేటు ఎంతకు తగ్గించడం 11 వ ప్రణాళికలో ఆరోగ్య లక్ష్యంగా పేర్కొన్నారు?

జ. 100 : 1,00,000

103. శిశు మరణరేటు ఎంతకు తగ్గించడం 11వ ప్రణాళికలో ఆరోగ్య లక్ష్యంగా పేర్కొన్నారు?

జ. 28 :1000

104. 2009 నాటికి అందరికి పరిశుభ్రమైన తాగునీరు అందించడం ఏ ప్రణాళిక కాలంలో ఆరోగ్య లక్ష్యం?

జ. 11వ

105. మొత్తం ప్రసూతి రేటును 2 : 1 కి తగ్గించడం ఏ ప్రణాళిక కాలంలోని ఆరోగ్య లక్ష్యం?

జ. 11వ

106. మానవ అభివృద్ధి సూచిక పదాన్ని ఏ సంవత్సరంలో ఐక్యరాజ్యసమితి ద్వారా రూపొందించారు?

జ. 1990

107. మొదటి మానవ అభివృద్ధి రిపోర్టు ఎవరి నాయకత్వంలో 1990 సంవత్సరంలో ప్రవేశపెట్టారు?

జ. మహబూబ్-ఉల్-హక్

108. ఎ) 2005 నాటికి భారతదేశం మానవ అభివృద్ధి సూచిక విలువ?

జ. 0.619

108 బి) 2005 సంవత్సరం నాటికి భారతదేశం మానవ అభివృద్ధిలో ఎన్నో స్థానంలో ఉంది?

జ. 128

SAKSHI

109. 2007 సంవత్సరంలో 132వ స్థానంలో ఉండగా 2008 నాటికి ఎన్నో స్థానంలో ఉంది?

జ. 134

110. లింగ సంబంధిత అభివృద్ధి సూచిక (GOI), లింగసాధికారిక కొలమానం(GEM), మానవ పేదరిక సూచిక (HPI) దేనికి అనుబంధ సూచికలు?

జ. మానవ అభివృద్ధి సూచిక

111. మానవ అభివృద్ధి సూచిక విజయాలను లెక్కిస్తే లింగ సంబంధిత అభివృద్ధి సూచిక వేటిని అంచనావేస్తుంది?

జ. స్త్రీ, పురుషుల మధ్య వ్యత్యాసాలు

112. మానవ అభివృద్ధి రిపోర్టు లింగ సాధికారిత కొలమానాన్ని ఏ సంవత్సరంలో ప్రవేశపెట్టింది?

జ. 1995

113. మానవ అభివృద్ధి రిపోర్టు 1997లో ఏ సూచికను ప్రవేశపెట్టింది?

జ. మానవ పేదరిక సూచిక

SAKSHI